నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023
BHADRADRI KOTHAGUDEM
పేజీలు PAGES : 12

భద్రాద్రి కొత్తగూడెం : ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ వద్దిరాజు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ దిండిగల

నేడు జననేత రాక

- ఖమ్మం, కొత్తగూడెంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు
- కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో .. ఖమ్మం ఎస్ఆర్అండ్బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో బహిరంగ సభలు
- సభలకు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న జనం, బీఆర్ఎస్ శ్రేణులు
- సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి అజయ్, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

8వ పేజీలో

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రానున్నారు. ఇప్పటికే పాలేరు, సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాల్లో నిర్వహించిన సభలకు హాజరైన సీఎం కేసీఆర్ మూడోసారి ఖమ్మం, కొత్తగూడెంలో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చేరుకుని ప్రకాశం స్టేడియంలో అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ మాట్లాడనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం ఎస్ఆర్అండ్బీజీఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలో శాసనసభ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రసంగించనున్నారు. రెండు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా.. భారీగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు. శనివారం ఖమ్మంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు పరిశీలించారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తదితరులు పరిశీలించారు.

- ఖమ్మం, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

ప్రగతి పథంలో రాములోరి ఇలాకా

- అభివృద్ధికి చిరునామా కొత్తగూడెం నియోజకవర్గం
- రూ.56.50 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం

మధ్య పేజీలో..